

పాపయ్యపేట చమన్‌లో కాళీమాత రూపంలో..



కాళేశ్వరంలో కూష్మాండ ఆలంకారంలో

# శరణు శరణు మాతా..

- వివిధ అలంకారాల్లో దర్శనం
- భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పూజలు
- కొనసాగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాలు



మహాలక్ష్మి అలంకారంలో భద్రకాళీ అమ్మవారు



పద్మాక్షి ఆలయంలో కూష్మాండ అలంకారంలో..

శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. నాలుగవ రోజైన బుధవారం ఆయాచోట్ల వివిధ అలంకారాల్లో దర్శనమివ్వగా భక్తులు విశేష పూజలు గావించారు. వరంగల్ నగరంలోని ప్రసిద్ధ భద్రకాళీ దేవాలయంలో అమ్మవారు మహాలక్ష్మి అలంకారంలో దర్శనమిచ్చారు. అలాగే హనుమకొండలోని హనుమద్గిరి పద్మాక్షి ఆలయంలో అమ్మవారు కూష్మాండ అలంకారంలో, కాళేశ్వర ముక్తీశ్వరాలయంలో అమ్మవారు కూష్మాండ అలంకారంలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆయాచోట్ల మహిళలు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని కొలిచి నైవేద్యాలు సమర్పించారు.

**- నమస్తే నెట్‌వర్క్, అక్టోబర్ 18**



నర్సంపేటలో అమ్మవారికి నైవేద్యం సమర్పిస్తున్న భక్తులు



తొర్రూరు : మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్ నాయకులు, ముదిరాజ్ సంఘ సభ్యులు

- ఎన్నికల ప్రచారంలో గులాబీ అభ్యర్థుల వెంటే ప్రజలు
- పలుచోట్ల పర్యటనలు ముమ్మరం చేసిన నేతలు
- మంగళ హారతులు, బతుకమ్మలతో స్థానికుల స్వాగతం
- జనగామలో పల్లా, ములుగులో నాగజ్యోతి ప్రచారం
- మంత్రి, ఎమ్మెల్యేల సమక్షంలో కొనసాగుతున్న చేరికలు



హనుమకొండలోని రాంనగర్‌లో ప్రజా ఆశీర్వాద యాత్రలో చీఫ్ విప్ దాస్యం



తరిగొప్పులలో రోడ్‌షోలో మాట్లాడుతున్న జనగామ అభ్యర్థి పల్లా



ఏటూరునాగారంలో ప్రచారంలో భాగంగా చేపలు విక్రయిస్తున్న ములుగు అభ్యర్థి బడే నాగజ్యోతి

# బీఆర్ఎస్ అభ్యర్థులకు సంపూర్ణ మద్దతు

నమస్తే తెలంగాణ, నెట్‌వర్క్, అక్టోబర్ 18 : ఉమ్మడి జిల్లాలోని పలు నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు ప్రచారాన్ని మొదలు పెట్టగా వారు వెళ్లిన ప్రతి ఊరిలోనూ ప్రజలు సంపూర్ణ మద్దతు పలుకుతున్నారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసి ఒకట్రెండు రోజుల నుంచి ఎమ్మెల్యే అభ్యర్థులు ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. జనగామ పట్టణ శివారులోని యశ్వంతపూర్‌లో ఎల్లమ్మ తల్లిని స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డితో కలిసి బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి బుధవారం దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి ఆలయ ఆవరణలో చెట్టుకు ముడుపు కట్టి ఎన్నికల ప్రచారానికి బయలుదేరారు. ములుగు నియోజకవర్గంలోని ఏటూరునాగారం మండల కేంద్రం, శివ్వాపూర్, గోగులపల్లిలో బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి ఎన్నికల ప్రచారం చేశారు. 'మీ ఆడబిడ్డను ఆదరించి మనస్ఫూర్తిగా ఆశీర్వదించండి' అని విజ్ఞప్తి చేయగా ప్రజలు పెద్దెత్తున మద్దతు పలికారు. ఆమెకు స్థానికులు మంగళ హారతులు, బతుకమ్మలతో స్వాగతం పలికారు. హోటల్‌లో చాయ్ పెడుతూ, మార్కెట్‌లో చేపలు అమ్ముతూ బడే నాగజ్యోతి స్థానికులతో మమేకమయ్యారు. భూపాలపల్లి నియోజకవర్గం పరిధిలోని మొగుళ్లపల్లి మండల కేంద్రం, పలు గ్రామాల్లో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ప్రచారం చేశారు. కార్యకర్తలతో సమావేశమయ్యారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను గడపగడపకూ తీసుకెళ్లి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్, బీజేపీల నుంచి పలువురు కార్యకర్తలు గండ్ర సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పాలకుర్తి నియోజకవర్గ పరిధిలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలో ఎమ్మెల్యే అరూరి రమేశ్, నర్సంపేట పరిధిలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, మహబూబాబాద్‌లో ఎమ్మెల్యే శంకర్‌నాయక్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో దాస్యం వినయ్‌భాస్కర్ ప్రజా ఆశీర్వాద యాత్రను కొనసాగించారు. కార్మిక సంఘాల నాయకులతో సమావేశాలు నిర్వహించారు. వరంగల్ తూర్పులో ఎమ్మెల్యే నరేందర్ సమక్షంలో బీఆర్ఎస్‌లోకి ఇతర పార్టీల నుంచి చేరికలు కొనసాగాయి.



వర్ధన్నపేట : ఎమ్మెల్యే రమేశ్ సమక్షంలో పార్టీలో చేరుతున్న అంబేద్కర్‌నగర్ యూత్ సభ్యులు



మొగుళ్లపల్లిలో బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను చదివి వినిపిస్తున్న ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



మహబూబాబాద్‌లోని లక్ష్మీపురం తండాలో ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌కు బొట్టు పెట్టి ఆశీర్వదిస్తున్న మహిళలు



నల్లబెల్లి : బొల్లోనిపల్లెలో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలతో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి



మహబూబాబాద్ ఎంపీ క్యాంప్ కార్యాలయంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



కురవిలో బతుకమ్మలతో ర్యాలీగా వస్తున్న మహిళలు

# బతుకమ్మల కోలాహలం

- ఊరూరా ఆడబిడ్డల సందడి
- ఐదో రోజూ వైభవంగా అట్ల బతుకమ్మ

బతుకమ్మ వేడుకలు ఊరూరా వైభవంగా సాగుతున్నాయి. ఐదో రోజైన బుధవారం 'అట్ల బతుకమ్మ' సందర్భంగా ఆడబిడ్డలు ఆడిపాడారు. పల్లెలు, పట్టణాల్లో చిన్నారులు, యువతులు, మహిళలు సాయంత్రం కాగానే వీధులు, కూడళ్ల వద్దకు చేరుకొని బతుకమ్మ పాటలకు అనుగుణంగా ఆడారు. పలుచోట్ల యువతులు ఉత్సాహంగా బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్ని ఉత్సాంగా నృత్యాలు చేశారు. ఇలా ఉమ్మడి జిల్లావ్యాప్తంగా పలు ఆలయాలు, బతుకమ్మ కుంటలు వద్ద కోలాహలంగా నెలకొంది. మహబూబాబాద్‌లో జరిగిన బతుకమ్మ ఉత్సవాల్లో మంత్రి సత్యవతి రాథోడ్, ఎంపీ మాలోత్ కవిత, ఇల్లందు ఎమ్మెల్యే హరిప్రియానాయక్ పాల్గొన్నారు.

**- నమస్తే నెట్‌వర్క్, అక్టోబర్ 18**



క్యాంప్ ఆఫీస్‌లో బతుకమ్మ పేర్చుతున్న ఎంపీ కవిత



నర్సంపేటలో బతుకమ్మ ఆడుతున్న జడ్పీ ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న



వాజేడులో బతుకమ్మలను నిమజ్జనం చేస్తున్న పీహెచ్‌సీ వైద్య బృందం



నెక్కొండలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు



మహబూబాబాద్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు